క్లుప్తంగా

ప్రమాదబీమా చెక్కు అందజేత



చెక్కు అందిస్తున్న ప్రభుత్వ విప్

ధర్మారం: వంటగ్యాస్ పేలిన సంఘటనలో ధర్మారం మండల కేంద్రానికి చెందిన బొడిగె మల్లేశం మరణించాడు. అతడి కుటుంబానికి మంజూరైన రూ.6.75లక్షల విలువైన చెక్కును మృతుడి భార్య మానసకు మంగళవారం ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్ అందించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ లావుడ్య రూప్లా నాయక్, పార్టీ మండల అధ్యక్షుడు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పాలకుర్తి రాజేశంగౌడ్ పాల్గొన్నారు.

పోలీసుల ఆకస్మిక తనిఖీ



తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు

గోదావరిఖని: గోదావరిఖని వన్‌టౌన్ రెండో సీఐ ఆధ్వర్యంలో సోమవారం అర్ధరాత్రి పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తిలక్‌నగర్, విఠల్‌నగర్, మార్కండేయకాలనీలో జులాయిగా తిరుగుతున్న యువకులు, మోటార్ సైకిళ్లను పట్టుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించి కౌన్సెలింగ్ నిర్వహించారు. రాత్రి 11గంటల తర్వాత దుకాణాలు తెరిచి ఉంచితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రెండో సీఐ కె.రవీందర్, ఎస్సైలు రమేశ్, శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

వీహెచ్‌ఆర్ ఫౌండేషన్ ఆర్థికసాయం



నగదు అందజేస్తున్న వీహెచ్‌ఆర్ సభ్యులు

గోదావరిఖనిటౌన్/కోల్‌సిటీ: స్థానిక గాంధీనగర్‌కు చెందిన సమీర్ రహమతుల్లా(18)కు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తలకు తీవ్ర గాయం కాగా కరీంనగర్ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. అతడి కుటుంబ సభ్యులకు వీహెచ్‌ఆర్ ఫౌండేషన్ నిర్వాహకుడు వ్యాళ్ల హరీశ్‌రెడ్డి ఆదేశాల మేరకు వైద్య ఖర్చుల నిమిత్తం రూ.10వేలు ఫౌండేషన్ రామగుండం ఇన్‌చార్జి సిగిరి రాము ఆధ్వర్యంలో మంగళవారం బాధితుని ఇంట్లో అందించారు. యుగేందర్, సదానందం, రాకేశ్, మహమూద్, షఫీ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం తనిఖీ



తనిఖీ చేస్తున్న అడిషనల్ డీఆర్‌డీఏ

ఎలిగేడు: మండల కేంద్రంలోని ఐకేపీ వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం సాయంత్రం అడిషనల్ డీఆర్‌డీఏ రవికుమార్ సందర్శించి తనిఖీ చేశారు. తేమశాతం పరిశీలించారు. నిర్ణీత తేమశాతం రాగానే తూకం వేసి రైస్‌మిల్లులకు పంపించాలని సూచించారు. ఏపీఎం సుధాకర్, సీసీ ఆనంద్, నిర్వాహకులు ఉన్నారు.

ఎమ్మెల్యేపై ఆరోపణలు చేస్తే సహించేది లేదు

పాలకుర్తి: బసంత్‌నగర్ కేశోరాం సిమెంట్ కర్మాగారం కార్మికుల దీపావళి బోనస్ విషయంలో ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని కేశోరాం పర్మినెంట్ యూనియన్ అధ్యక్షుడు బయ్యపు మనోహర్‌రెడ్డి అన్నారు. బసంత్‌నగర్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ పర్శవేని శ్రీనివాస్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ముక్కెర శ్రీనివాస్‌తో కలిసి ఆయన మాట్లాడారు. తెల్ల కనుకయ్య, దారవేని రాజు, నాగుల వంశీ పాల్గొన్నారు.

నేడు వృత్తిశిక్షణ కోర్సులు ప్రారంభం

గోదావరిఖని: నిరుద్యోగ యువతకు వృత్తి శిక్షణ కోర్సులను ఈనెల 27న ఆర్జీ–1 కమ్యూనిటీ హాలులో ప్రారంభిస్తున్నట్లు అధికార ప్రతినిధి కిరణ్‌బాబు తెలిపారు. టైలరింగ్, బ్యూటీషియన్, మగ్గం వర్క్స్, ఫ్యాషన్ డిజైనింగ్ కోర్సులను బుధవారం ఉదయం 10.30 గంటలకు సేవా అధ్యక్షురాలు అనిత చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. అలాగే 2023–24లో నిర్వహించిన 18 వృత్తి కోర్సుల్లో శిక్షణ పొందిన అభ్యర్థులకు సర్టిఫికెట్లు కూడా అందజేయనున్నట్లు వివరించారు. కోర్సులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు, సర్టిఫికెట్స్ తీసుకొనే అభ్యర్థులు సకాలంలో హాజరు కావాలని సూచించారు.



పెద్దపల్లిరూరల్: బీజేపీ ఆఫీసులో వేడుకలు



రామగుండం: నివాళి అర్పిస్తున్న దళిత ప్రతినిధులు



కమాన్‌పూర్: గుండారంలో ప్రతిజ్ఞ

రాజ్యాంగ దినోత్సవం

పెద్దపల్లిరూరల్/యైటింక్లయిన్‌కాలనీ/రామగుండం/గోదావరిఖనిటౌన్/కమాన్‌పూర్/కాల్వశ్రీరాంపూర్/జూలపల్లి/ఓదెల /రామగిరి: జిల్లావ్యాప్తంగా భారత రాజ్యాంగ దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. నాయకులు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.



కాల్వశ్రీరాంపూర్ అంబేడ్కర్ చౌరస్తాలో..



యైటింక్లయిన్‌కాలనీ: పూలమాల వేస్తున్న నాయకులు

సంక్షేమం, అభివృద్ధే ధ్యేయం

ఎలిగేడు: ప్రజా సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు. సుల్తాన్‌పూర్ – శివపల్లి వరకు రూ.3,95,00,000 వ్యయంతో చేపట్టిన బీటీ రోడ్డు, రూ.10లక్షలు వెచ్చించి సుల్తాన్‌పూర్‌లో చేపట్టిన అంతర్గత సీసీరోడ్ల నిర్మాణానికి ఆయన మంగళవారం శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తమది ప్రజాప్రభుత్వమన్నారు. ఎంపీడీవో భాస్కర్‌రావు, పీఆర్‌ఏఈ జగదీశ్, ఏపీఎం సుధాకర్, ఏపీవో సదానందం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకుడు దుగ్యాల సంతోష్‌రావు, మాజీ సర్పంచులు పాల్గొన్నారు.



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే విజయరమణారావు

కార్మిక వ్యతిరేక విధానాలు ప్రతిఘటించండి

గోదావరిఖని: కేంద్ర ప్రభుత్వ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు ఇ.నరేశ్, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు మేరుగు చంద్రయ్య పిలుపునిచ్చారు. గోదావరిఖని పైలాన్ చౌరస్తాలో నిరసన తెలిపారు.

కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలని ఏఐటీయూసీ నాయకులు మడ్డి ఎల్లాగౌడ్ పిలుపునిచ్చారు. దేశవ్యాప్త ఆందోళనలో భాగంగా నగరంలోని సివిల్ డిపార్ట్‌మెంట్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు.

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం ప్రాజెక్టు లేబర్ గేట్ వద్ద కేంద్ర ఎన్టీపీసీ కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ నాయకులు నిరసన తెలిపారు.

రామగిరి: ఆర్జీ–3 డివిజన్ ఓసీపీ–2లో సీఐటీయూ ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలతో నిరసన చేపట్టారు.

జూలపల్లి: మండల కేంద్రంలో పంచాయతీ కార్మికులు, కూలీలతో కలిసి సీఐటీయూ జిల్లా కార్యదర్శి సీపెల్లి రవీందర్ మండల తహసీల్దారు స్వర్ణకు వినతిపత్రం అందజేశారు.



గోదావరిఖని: నిరసన తెలుపుతున్న నాయకులు

సుల్తానాబాద్: జేఏసీ పిలుపు మేరకు పట్టణంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు.

రామగుండం: దేశవ్యాప్త పిలుపులో భాగంగా తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.

ఎలిగేడు: మండలంలో జీపీ ఉద్యోగ, కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తహసీల్దార్ బషీరొద్దీన్‌కు వినతిపత్రం అందజేశారు.

జ్యోతినగర్: రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మంగళవారం డిప్యూటీ తహసీల్దార్‌కు సీఐటీయూ జిల్లా కోశాధికారి ఎం.రామాచారి వినతిపత్రం అందించారు.

డిసెంబర్ 5లోగా ఆన్‌లైన్ పూర్తి చేయాలి

సుల్తానాబాద్: కుటుంబ సర్వే దరఖాస్తుల ఆన్‌లైన్ డిసెంబర్ 5లోగా పూర్తిచేయాలని సీపీవో రవీందర్ ఆదేశించారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో డాటా ఎంట్రీ ఆపరేటర్ల పనితీరును మంగళవారం ఆయన పరిశీలించారు. ఎంపీడీవో దివ్యదర్శన్‌రావు, ఎంపీవో సమ్మిరెడ్డి, సూపరింటెండెంట్ ఫక్రుద్దీన్, సీనియర్ అసిస్టెంట్ సాదిక్ పాషా, వేణు, అలీ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

సమగ్ర సర్వే ఆకస్మిక తనిఖీ

కాల్వశ్రీరాంపూర్: మండల పరిషత్ కార్యాలయంలో కొనసాగుతున్న సర్వే ఆన్‌లైన్‌ను డీఎల్‌పీవో వేణుగోపాల్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఎంపీడీవో రామ్మోహనాచారి, ఎంపీవో గోవర్ధన్ పాల్గొన్నారు.



సుల్తానాబాద్: పరిశీలిస్తున్న సీపీవో రవీందర్

రామగిరి: ముత్తారం మండల ప్రజా పరిషత్ ఆఫీసులో కొనసాగుతున్న సర్వే డాటా ఎంట్రీ తీరును మంగళవారం ఎంపీడీవో సురేశ్ పరిశీలించారు. ఎంపీవో బైరి కిరణ్, ఆపరేటర్లు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

• ముదిరాజ్ సొసైటీలో అవకతవకలపై చర్యలు తీసుకోవాలి

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని పందిల్ల ముదిరాజ్ సొసైటీలో అవినీతి, అవకతకలపై సంబంధిత జిల్లా ఉన్నతాధికారులు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని గ్రామానికి చెందిన మత్స్యకార్మిక సంఘం సభ్యులు విజ్ఞప్తి చేశారు. సొసైటీ సభ్యులు పోతరవేన మల్లేశ్, స్వామి, కందుల స్వామి, రాజేశం మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ విషయమై మత్స్యశాఖ జిల్లా అధికారి నరేశ్ కుమార్ నాయుడును వివరణ కోరగా పందిల్ల ముదిరాజ్ సొసైటీలో జరిగిన అక్రమాలపై విచారణ చేస్తున్నామని తెలిపారు. బాధ్యులపై చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

• ముగిసిన ఆలయ వార్షికోత్సవం

యైటింక్లయిన్‌కాలనీ: యైటింక్లయిన్‌కాలనీ అయ్యప్పస్వామి ఆలయంలో వార్షిక వేడుకలు సోమవారం రాత్రి మహా పడిపూజతో ముగిశాయి.

• అయ్యప్ప ఆలయంలో మెట్లపూజ

సుల్తానాబాద్: పట్టణంలోని నీరుకుల్ల రోడ్డులో ఉన్న అయ్యప్పస్వామి ఆలయంలో మెట్లపూజ మంగళవారం నిర్వహించారు. జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్యగౌడ్, మాజీ జెడ్పీటీసీ ఐల రమేశ్ పాల్గొన్నారు.

• నిత్యావసరాలు అందజేత

జ్యోతినగర్: ఎన్టీపీసీ అన్నపూర్ణకాలనీకి చెందిన శ్రీసీతారామ సేవాసమితి సభ్యులు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న నిరుపేద డ్రైవర్ గొర్రె రాజు కుటుంబ సభ్యులకు మంగళవారం నిత్యావసర వస్తువులు అందించారు. సేవాసమితి అధ్యకురాలు గోలివాడ చంద్రకళ, కంది సుజాత పాల్గొన్నారు.

• పద్మశాలీ కమిటీకి సన్మానం

జూలపల్లి: నూతనంగా ఎన్నికైన జూలపల్లి గ్రామ పద్మశాలీ సంక్షేమ సంఘం కమిటీ సభ్యులను మంగళవారం జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, నేనున్నా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు రఘువీర్‌సింగ్ సన్మానించారు. స్థానిక మార్కండేయస్వామి ఆలయంలో అధ్యక్షుడు మెరుగు రమేశ్, కమిటీ సభ్యులను సన్మానించారు.

• ఉపాధి కూలీలకు సన్మానం

పాలకుర్తి: రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మండలంలోని వేంనూర్‌లో మంగళవారం ఉపాధిహామీ కూలీలను సన్మానించారు. గ్రామానికి చెందిన వేల్పుల మల్లేశం ఇంటి వద్ద ఉపాధి పథకంలో భాగంగా నూతనంగా నిర్మించనున్న క్యాటిల్ షెడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు.

• ప్రభుత్వ పాఠశాలకు వంటపాత్రల వితరణ

ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం కార్పొరేషన్ 39వ డివిజన్ ఖాజీపల్లి ప్రభుత్వ పాఠశాలకు మంగళవారం మిట్టపల్లి అఖిల్ జ్ఞాపకార్థం అమ్మమ్మ, తాతయ్య అనుమల జానకి, భద్రయ్య దంపతులు వంటపాత్రలు అందజేశారు.

• దాతలకు సన్మానం

సుల్తానాబాద్: సుల్తానాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు రెండు వాటర్ ఫ్రిడ్జ్‌లు, పది కుర్చీలను పట్టణానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ బూడిద శరిష్మ–ప్రియతమ్ దంపతులు ఇటీవల అందజేశారు. మంగళవారం పాఠశాల ఆవరణలో వాటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం శారద, ఉపాధ్యాయులు దాతలను సన్మానించారు.

• ఖని కోర్టులో నాగుపాము హల్‌చల్

గోదావరిఖనిటౌన్: గోదావరిఖని మున్సిఫ్ కోర్టులో నాగుపాము మంగళవారం హల్‌చల్ చేసింది. కోర్టు ప్రాంగణంలో కక్షిదారులు కూర్చునే ఇనుప బెంచీల్లోని పైప్‌లోనికి నాగుపాము దూరింది. పైప్‌లో నుంచి నాగుపాము బయటకు రావడంతో కోర్టు సిబ్బంది, కక్షిదారులు భయాందోళనకు గురయ్యారు. దీంతో ఓ వ్యక్తి చాకచక్యంగా పైప్‌లో నుంచి నాగుపామును పట్టి తీసి అడవిలోకి వదిలేశాడు.

• సెపక్‌తక్రా ఉపాధ్యక్షుడికి సన్మానం

కమాన్‌పూర్: సెపక్‌తక్రా అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన పూదరి సత్యనారాయణ గౌడ్‌ను మంగళవారం మండల బీఆర్‌ఎస్ నాయకులు సన్మానించారు. బీఆర్‌ఎస్ మండల కన్వీనర్ తాటికొండ శంకర్, బొమ్మగాని అనిల్, బోనాల వెంకటేశం, శ్రీనివాస్, గట్టయ్య, సాయి, లక్ష్మీమల్లు, శంకర్‌గౌడ్, రామ్మూర్తి, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

• మహాధర్నా విజయవంతం చేయండి

రామగిరి: కాటారంలో దళితబంధు సాధన సమితి ఆధ్వర్యంలో డిసెంబర్7న నిర్వహించనున్న మహాధర్నాను విజయవంతం చేయాలని దళితబంధు సాధన సమితి నాయకులు కోరారు. సెంటినరికాలనీలో మంగళవారం విలేకరులతో మాట్లాడారు.

• కొవ్వొత్తులతో నివాళి

పెద్దపల్లిరూరల్: పట్టణంలోని బస్టాండ్ వద్ద మంగళవారం బీఆర్‌ఎస్ నాయకురాలు దాసరి ఉష ఆధ్వర్యంలో వాంకిడి గిరిజన గురుకుల విద్యార్థిని శైలజకు కొవ్వొత్తులతో నివాళి అర్పించారు.

నిధులు మంజూరు చేయాలి



వినతిపత్రం ఇస్తున్న గౌడసంఘం నాయకులు

కమాన్‌పూర్: మండల కేంద్రంలో అసంపూర్తి పనులతో నిలిచిపోయిన గౌడ సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణం పూర్తి చేయడానికి నిధులు మంజూరు చేయాలని మంగళవారం మంత్రి శ్రీధర్‌బాబుకు గౌడ సంఘం అధ్యక్షుడు నగునూరి నర్సయ్యగౌడ్ వినతి పత్రం అందజేశారు. మంథని మండలం ఖానాపూర్‌లోలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రిని గౌడ సంఘం నాయకులు కలిసి విన్నవించారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం రూ.15లక్షలు మంజూరి చేసి పనులు పూర్తి చేయించాలని కోరారు.

కార్మిక సమస్యల పరిష్కారంలో ముందంజ

గోదావరిఖని: కార్మిక సమస్యల సాధనలో ఐఎన్‌టీయూసీ ముందంజలో ఉందని ఆ యూనియన్ ఆర్జీ–3 ఉపాధ్యక్షుడు కోట రవీందర్‌రెడ్డి అన్నారు. ఓసీపీ–1 సైటాఫీస్‌లో మంగళవారం నిర్వహించిన గేట్ మీటింగ్‌లో సెంట్రల్ కార్యదర్శి గడ్డం తిరుపతితో కలిసి ఆయన మాట్లాడారు. కార్మికులకు యూనియన్ ఇచ్చిన వాగ్దానం మేరకు సెక్రటరీ జనరల్ జనక్‌ప్రసాద్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారన్నారు. ఇప్పటికే చేసిన వాగ్దానాల్లో గోదావరిఖనిలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు చేయడం, కార్మికుల డిపెండెంట్ వయస్సు 35 నుంచి 40ఏళ్లకు పెంచడం, ప్రైవేట్ కార్మికులకు రూ.5వేల బోనస్ ఇప్పించామన్నారు. నాయకులు శ్రీనివాసరావు, ప్రభాకర్‌రెడ్డి, సదానందం, ఆనంద్, ప్రవీణ్‌రెడ్డి విజయ్ పాల్గొన్నారు.

క్రైం కార్నర్

జీడీకే–5 ఓసీపీలో దగ్ధమైన షావల్

గోదావరిఖని: సింగరేణి సంస్థ రామగుండం డివిజన్–1 పరిధిలోని జీడీకే–5 ఓసీపీలో సింధూషావల్ అగ్ని ప్రమాదానికి గురైంది. ప్రాజెక్టు కోల్‌యార్డ్–2 వద్ద పనిచేస్తున్న క్రమంలో అగ్నిప్రమాదానికి గురై మంటలు చెలరేగాయి. షావల్ ఆపరేటర్ బయటకు దూకి ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నాడు. హోస్‌పైపుల వద్ద ఆయిల్ లీకేజీలతో ఈ ప్రమాదం జరిగినట్లుగా తెలుస్తోంది. సంఘటనపై అధికారులు విచారణ చేపట్టారు.

గోడకూలి బైకులు ధ్వంసం

పెద్దపల్లిరూరల్: పట్టణంలో చేపట్టిన అభివృద్ధి పనుల్లో భాగంగా చేపట్టిన డ్రైనేజీల నిర్మాణ పనుల కోసం తవ్వకాలు చేపట్టారు. మంగళవారం ఉదయం గోడకూలి రెండు బైకులు ధ్వంసమయ్యాయి. అకస్మాత్తుగా గోడ కూలడంతో బైకులు ధ్వంసమయ్యాయని వాహనదారులు వాపోయారు.

నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ అయితే జైలుకే..

పెద్దపల్లిరూరల్: నాన్‌బెయిలబుల్ వారెంట్లు జారీ అయితే జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుందని ఎస్సై లక్ష్మణ్‌రావు తెలిపారు. పెద్దపల్లి మండలం మూలసాలకు చెందిన కొయ్యడ చిరంజీవి, కొయ్యడ ఎల్లయ్య, గోదావరిఖనికి చెందిన గజ్జెల్లి అంజయ్య, కనుమల్ల స్వరూప, గజ్జెల్లి సతీశ్‌పై నాన్‌బెయిలబుల్ వారెంటు జారీ కాగా మంగళవారం అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరు పర్చామన్నారు.

లారీ డ్రైవర్‌పై కేసు నమోదు

పెద్దపల్లిరూరల్: అతిగా మద్యం సేవించి కర్ర లోడ్‌తో ఉన్న లారీని అజాగ్రత్తగా అతివేగంగా నడపడంతో రాజీవ్‌రోడ్డు వెంట రాకపోకలు సాగిస్తున్న వాహనదారులు, ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. ఖమ్మం నుంచి కాగజ్‌నగర్‌కు కర్ర లోడ్‌తో వెళ్తున్న లారీ పట్టణంలోని ప్రగతినగర్ ప్రాంతంలో ట్రాఫిక్ కోన్లను ఢీకొట్టుకుంటూ వెళ్లాడు. ట్రాఫిక్ పోలీసులు వెంబడించి లారీని నిలిపివేయించారు. లారీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. బ్రీత్ అనలైజర్‌తో పరీక్షించి అతిగా మద్యం సేవించి ఉన్నట్టు నిర్ధారించి కేసు నమోదు చేసినట్టు ట్రాఫిక్ సీఐ అనిల్‌కుమార్ తెలిపారు.

జీఎం కాలనీలో ఉచిత వైద్యశిబిరం

గోదావరిఖని: మెడికవర్ హాస్పిటల్ సహకారంతో మంగళవారం స్థానిక జీఎం కాలనీలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. జనగామ మండల అధ్యక్షుడు గుండబోయిన భూమయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి కందుల సంధ్యారాణి పాల్గొన్నారు. 300మందికి పరీక్షలు నిర్వహించారు. ఈసీజీలో సమస్య ఉన్నవారికి కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రిలో ఉచితంగా 2డీఈకో పరీక్షలు నిర్వహించనున్నట్లు డాక్టర్లు తెలిపారు. కాలనీవాసులు గుండెబోయిన వెంకటయ్య, కొమురవెల్లి రాకేశ్, కొమురవెల్లి విశ్వనాథ్, సాగర్ కొమ్ము, సంపత్, సతీశ్ పాల్గొన్నారు.

వరికొయ్యలను కాల్చొద్దు

ఎలిగేడు: పొలాల్లోని వరి కొయ్యలను కాల్చ కుండా కలియదున్నితే భూసారం పెరుగుతుందని మండల వ్యవసాయ అధికారి ఎం.ఉమాపతి అన్నారు. మండల కేంద్రంలోని రైతువేదికలో వ్యవసాయంపై మంగళవారం రైతులకు అవగాహన కల్పించారు. ఏఈవోలు సురేశ్, గణేశ్, నరేశ్ పాల్గొన్నారు.



కమాన్‌పూర్: మంథని–పెద్దపల్లి ప్రధాన రహదారి నుంచి కమాన్‌పూర్ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లే రహదారి వెంట నాటిన చెట్లకొమ్మలు పెరిగిపోవడంతో మూలమలుపు వద్ద ప్రమాదంగా మారింది. పోలీస్‌స్టేషన్ వైపు నుంచి మంథని–పెద్దపల్లి ప్రధాన రహదారికి వచ్చే వాహనదారులకు ఇరువైపులా వచ్చే వాహనాలు కనిపించక ఇప్పటి వరకు చిన్న చిన్న ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. ఎలాంటి పెను ప్రమాదం జరగకముందే చెట్లకొమ్మలను తొలగించాలని వాహనదారులు కోరుతున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 97053 46608, 98499 71500

సింగరేణి వార్తలు

రాజ్యాంగం ద్వారానే సమాన హక్కులు



గోదావరిఖని: ప్రతిజ్ఞ చేస్తున్న జీఎం వెంకటయ్య



గోదావరిఖని: ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

గోదావరిఖని: రాజ్యాంగంతోనే అందరికీ సమాన హక్కులు లభించాయని ఆర్జీ–2 జీఎం బండి వెంకటయ్య అన్నారు. జీఎం కార్యాలయంలో మంగళవారం రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రెటరీ జీగురు రవీందర్, ఎస్‌వోటూ జీఎం ఎం.రాముడు, అధికారుల సంఘం ప్రతినిధి నితిన్‌కుమార్, ఏరియా రక్షణ అధికారి సంతోష్‌కుమార్, డీజీఎం పర్సనల్ అనిల్ కుమార్, సివిల్ డీజీఎం ధనుంజయ, ఐఈడీ డీజీఎం మురళీకృష్ణ, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, ఎస్ఈ పర్చేజ్ పండరీనాథ్, డీవైపీఎం వేణుగోపాల్, వంశీధర్, సర్వే అధికారి ఫణీంద్ర, ఫారెస్ట్ అధికారి నవీన్‌కుమార్ పాల్గొన్నారు.

గోదావరిఖని: ఆర్జీ–1 జీఎం కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, ఉద్యోగులు ప్రతిజ్ఞ చేశారు. ఎన్విరాన్‌మెంట్ డీజీఎం ఆంజనేయప్రసాద్, ఐఈడీ ఏజీఎం ఆంజనేయులు, అధికారులు క్రాంతి, రవీందర్‌రెడ్డి, ధనలక్ష్మీబాయి, శ్రావణ్‌కుమార్, వీరారెడ్డి, హన్మంతరావు, కుమారస్వామి, ప్రభాకర్, బీమ్లా, రాజేశ్, కర్ణ పాల్గొన్నారు.



రామగిరి: ప్రతిజ్ఞ చేస్తున్న జీఎం సుధాకర్‌రావు

రామగిరి: జీఎం కార్యాలయం ఆవరణలో మంగళవారం భారత రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. ఆర్జీ–3 జీఎం నరేంద్ర సుధాకర్‌రావు, గుర్తింపు, ప్రాతినిధ్య, అధికారుల సంఘం ప్రతినిధులు ఎం.రామచంద్రారెడ్డి, కోట రవీందర్‌రెడ్డి, జి.శ్రీనివాసరావు, ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖర్‌బాబు, విభాగాధిపతులు రాజారెడ్డి, సుదర్శనం, ఐలయ్య, బి.వి.సత్యనారాయణ, రాజేశ్వరి, అధికారులు కోల శ్రీనివాస్‌గౌడ్, గుర్రం శ్రీహరి, సునీల్‌ప్రసాద్, రాజేశం, మతీన్ హుస్సేన్, విక్రమ్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషిచేస్తాం

రామగిరి: కార్మిక సమస్యల పరిష్కారానికే గుర్తింపు సంఘం ప్రతినిధులతో ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆర్జీ–3, ఏపీఏ జీఎంలు నరేంద్ర సుధాకర్‌రావు, కొప్పుల వెంకటేశ్వర్లు అన్నారు. జీఎం కార్యాలయలోని సమావేశ మందిరంలో ఆర్జీ–3, ఏపీఏ జీఎంలు, గుర్తింపు సంఘం ఏరియా బ్రాంచ్ సెక్రటరీ ఎం.రామచంద్రారెడ్డితో మంగళవారం పలు సమస్యలపై చర్చించారు. జీఎంలు మాట్లాడుతూ ఏరియా పరిధిలో ఉన్న సమస్యలు సంబంధిత అధికారుల ద్వారా వివరాలు సేకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కార్పొరేట్ పరిధిలో ఉన్న సమస్యలు సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. సెంట్రల్ సెక్రటరీ జూపాక రాంచందర్, స్ట్రక్చరల్ కమిటీ సభ్యులు డి.టి.రావు, ఎస్.విజయ్ రాఘవ, ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖర్‌బాబు, ఎస్‌వోటూ జీఎంలు జి.రఘుపతి, బి.సత్యనారాయణ, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ ఎం.రామ్మోహన్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం పాల్గొన్నారు.



గుర్తింపు సంఘం ప్రతినిధులతో చర్చిస్తున్న జీఎంలు ఎన్.సుధాకర్‌రావు, కె.వెంకటేశ్వర్లు

ప్రజాపాలనతో ప్రజలకు చేరువ

సుల్తానాబాద్‌రూరల్: ప్రజాపాలనతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేరువైందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్యగౌడ్ అన్నారు. సుల్తానాబాద్ మండలం సుద్దాలలో ఉపాధిహామీ పనుల జాతర ప్రారంభించారు. పశువుల పాక నిర్మాణం కోసం అన్నయ్యగౌడ్ భూమి పూజ చేశారు. ఏఎంసీ చైర్మన్ ప్రకాశ్‌రావు, ఎంపీడీవో దివ్యదర్శన్, ఎంపీవె సమ్మిరెడ్డి, ఏపీవో మల్లేశ్వరి, కార్యదర్శి సాగర్ పాల్గొన్నారు.

ఘనంగా ప్రజాపాలన విజయోత్సవాలు

ఓదెల: మండలంలోని మడకలో ప్రజాపాలన విజయోత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యదర్శి జ్యోతి ఆధ్వర్యంలో ప్రజాపాలన విజయోత్సవాలు గ్రామస్తులకు వివరించారు. అనంతరం ఉపాధిహామీ పథకం కింద క్యాటిల్ షెడ్డు నిర్మాణం కోసం శంకుస్థాపన చేశారు. మాజీ ఎంపీటీసీలు ఆవుల ముక్తేశ్వర్, రాపోలు హన్మంతరావు, ఫీల్డ్ అసిస్టెంట్ ప్రసాద్, నాయకులు గోస్కె రాజేశం, రవి పాల్గొన్నారు.



సుల్తానాబాద్‌రూరల్: పనులు ప్రారంభిస్తున్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్యగౌడ్

కార్మికులకు సన్మానం

రామగుండం: అంతర్గాం మండల పరిధి ముర్మూర్ పంచాయతీలో ప్రజాపాలన విజయోత్సవాలతో పాటు భారత రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. కుందనపల్లి, పెద్దంపేట, గోలివాడ గ్రామాల్లోని చెరువుల వద్ద రాజ్యాంగ దినోత్సవం ప్రతిజ్ఞ చేశారు. అనంతరం పశువుల పాక నిర్మాణం ప్రారంభించారు. ఎంపీడీవో ఎంఏ.అలీం, డీఆర్‌డీఏ అధికారులు కొమురయ్య, రాఘవులు, ఈజీఎస్ ఏపీవో రమేశ్, ఈసీ అయూబ్‌ఖాన్, టీఏ లీల, కార్యదర్శి సాదుల కమల ఉన్నారు.